ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:23.05.2025 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న్యూఢిల్లీలో రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సదస్సును ప్రారంభిస్తారు.
2. భారత్, పాకిస్తాన్ మధ్య చర్చలు ద్వైపాక్షికంగానే జరగాలన్న వైఖరిని మన దేశం పునరుద్ఘాటించింది.
3. రానున్న రెండు రోజుల్లో గుజరాత్, కొంకణ్, గోవా, కర్ణాటక, కేరళల రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఆయా రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు పై - లక్నో సూపర్ జెయింట్స్ 33 పరుగుల తేడాతో విజయం సాధించింది.

------------------------

**PM NORTHEAST SUMMIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సదస్సును ప్రారంభిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు - ఈశాన్య ప్రాంతాన్ని పెట్టుబడులకు అపారమైన అవకాశాలు గల ప్రాంతంగా తీర్చిదిద్దడం, ప్రపంచ, దేశీయ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సదస్సులో మంత్రుల సమావేశాలు, ప్రపంచ దేశాల మధ్య సమావేశాలు, స్టార్టప్‌లు, కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వ శాఖలు - పెట్టుబడులను ప్రోత్సాహించేందుకు చేపట్టిన కార్యక్రమాలు ఉంటాయి. కాగా పర్యాటకం, ఆతిథ్యం, వ్యవసాయ-

ఆహార ప్రాసెసింగ్ అనుబంధ రంగాలు, వస్త్రాలు, చేనేత, హస్తకళలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్య అభివృద్ధి, సమాచార సాంకేతికత, మౌలిక సదుపాయాలు, ఇంధనం, వినోదం క్రీడలు వంటి రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సాహించడంపై ప్రధానంగా దృష్టి సారిస్తారు.

**NSD**

-------------------------

## MEA BRIEFING

భారత పాకిస్తాన్ ల మధ్య చర్చలు ద్వైపాక్షికంగానే జరగాలన్న వైఖరిని మన దేశం పునరుద్ఘాటించింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. చర్చలు, ఉగ్రవాదం కలిసి ముందుకు సాగలేవని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌పై జరిగే ఏదైనా ద్వైపాక్షిక చర్చ... పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భారత భూభాగం సమస్య నుంచి మాత్రమే ప్రారంభమవుతుందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ తాను సీమాంతర ఉగ్రవాదానికి మద్దతును విరమించుకున్నట్లు మనకు విశ్వాసం కల్పించేంత వరకు సింధు జలాల ఒప్పందం నిలుపుదలలో ఉంటుందని రణధీర జైశ్వాల్ తెలిపారు.

**NSD**

-------------------------

## AMIT SHAH - YAMUNA

ఢిల్లీలో  తాగునీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచడం యమునా నదిని శుభ్రపరచడంలో సమగ్ర విధానాన్ని అవలంబించడానికి సంబంధించి - కేంద్ర హోంమంత్రి అమిత్ షా న్యూఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి.... యమునా నది కేవలం నది మాత్రమే కాదని, విశ్వాసానికి చిహ్నం అని, నది పరిశుభ్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఢిల్లీలో యమునా నది, తాగునీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థల కోసం 20 సంవత్సరాల ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించాలని అమిత్ షా చెప్పారు. నగరంలో తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు సమర్థవంతమైన - నీటి పంపిణీ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం

ఉందని చెప్పారు. మురుగు కాలువల నుంచి పూడికతీతకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని కూడా మంత్రి చెప్పారు. ఈ సమావేశంలో గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్, జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, ప్రభుతులు పాల్గొన్నారు.

**NSD**

------------------------

**GOA-VICE PRESIDENT**

డిజిటలైజేషన్, అనువాదాలు, పాఠ్యంతర అధ్యయనాల ద్వారా అందే మన దేశ ప్రాచీన విజ్ఞానాన్ని పునరుద్ధరించవలసి ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ చెప్పారు. గోవాలోని రాజ్ భవన్‌లో ప్రాచీన వైద్య మహామహులుచరక్, సుశ్రుత విగ్రహాలను ఆవిష్కరించిన అనంతరం ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ.. సాంప్రదాయ గ్రంథాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు.

**NSD**

------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------------

**EVE. IMD WEATHER**

రానున్న రెండు రోజుల్లో గుజరాత్, కొంకణ్, గోవా, కర్ణాటక, కేరళలలో అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది ఈ మేరకు ఆ రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అరేబియా సముద్రంపై ఏర్పడిన అల్పపీడనం ఉత్తరం దిశగా కదిలి, రానున్న 24 గంటల్లో మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ

తెలిపింది. దీని ప్రభావంతో రానున్న వచ్చే వారం రోజుల వరకు - ఈ ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. మధ్య మహారాష్ట్ర, అండమాన్ నికోబార్ దీవులు, అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, కోస్తా ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, కేరళ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, సిక్కింలలోని కొన్ని ప్రాంతాల్లో ఇటువంటి పరిస్థితులే ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది.

తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తర కర్ణాటక, ఒడిశా, ఉప హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తర ప్రదేశ్, విదర్భలలోని కొన్ని ప్రాంతాల్లో రానున్న 2, 3 రోజుల వరకు ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని కూడా తెలిపింది. ఇదిలా ఉండగా, రేపటి వరకు పశ్చిమ రాజస్థాన్, జమ్మూ, పంజాబ్, హర్యానా చండీగఢ్, ఉత్తర మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలుల పరిస్థితులు కొనసాగుతాయని ఐఎండీ పేర్కొంది.

**NSD**

-------------------------

**IPL - CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు పై - లక్నో సూపర్ జెయింట్స్ 33 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ - నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 235 పరుగులు చేసింది. లక్ష్య చేధనలో గుజరాత్ టైటాన్స్ 9 వికెట్ల నష్టానికి 202 పరుగులు మాత్రమే చేయగలిగింది.

కాగా ఈరోజు లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

-------------------------

## MANDAVIYA-LEAGUE

దేశవ్యాప్తంగా లీగ్ సంస్కృతిని అభివృద్ధి చేయడానికి ఈ సంవత్సరం కేంద్రం 13 కొత్త ప్రొఫెషనల్ స్పోర్ట్స్ లీగ్‌లను ఏర్పాటు చేస్తుందని కేంద్ర క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. వీటిలో యోగా, సైక్లింగ్, బాస్కెట్‌బాల్, విలువిద్య, బాక్సింగ్ ఉన్నాయి. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి.. దేశ క్రీడా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి - జాతీయ క్రీడా సమాఖ్యలకు - సవరించిన గ్రాంట్‌ను కూడా ప్రకటించారు.

**NSD**

-------------------------

## MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 122వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

-------------------------

## MISS WORLD

మిస్ వరల్డ్ 2025 పోటీదారులు – నిన్న హైటెక్ సిటీలోని శిల్పారామంలో చిత్రలేఖనం, కుండలు, బుట్టలు నేయడం వంటి సాంప్రదాయ కళల మ్యూజియంను సందర్శించారు. మిస్ వరల్డ్ పోటీదారులు స్వయం సహాయక సంఘాల కళాకారులు, మహిళలతో కలిసి నృత్యం

చేశారు. ఇదిలా ఉండగా 72వ ఎడిషన్ మిస్ వరల్డ్ టాలెంట్ పోటీలో 24 మంది ఫైనలిస్టులు మిగిలారు. మన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తా ఫైనల్ లిస్టులో ఉన్నారు. ఈ యువతులు – ఈ రోజు ప్రపంచ ప్రేక్షకుల ముందు తమ ప్రత్యేక నైపుణ్యాలను ప్రదర్శిస్తారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 మంది ఈ పోటీలో పాల్గొన్నారు.

**DESK**

-------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

------------------------

**SHUKLA** **MP-I**

**23.05.2025**

**PM NORTHEAST SUMMIT**

Prime Minister Narendra Modi will inaugurate the Rising North East Investors Summit in New Delhi today. The two-day summit aims to highlight North East Region as a land of opportunity and attract global and domestic investment. The summit will include ministerial sessions, Business-to-Government sessions and meetings, startups and exhibitions of policy, and related initiatives taken by State Government and Central ministries for investment promotion.

The main focus sectors of investment promotion include Tourism and Hospitality, Agro-Food Processing and allied sectors; Textiles, Handloom, and Handicrafts, Healthcare, Education and Skill Development, Information Technology and its enabled Services, Infrastructure and Logistics, Energy, and Entertainment and Sports.

The two day event also marks the culmination of various pre-summit activities, such as series of roadshows, and states' roundtables including Ambassador's Meet and Bilateral Chambers Meet organized by the central government with support from the state governments of the North Eastern Region.

**CB/BHANU/0353**

**SHUKLA** **MP-II**

**23.05.2025**

**IPL - CRICKET**

In IPL Cricket, Lucknow Super Giants recorded a 33-run win over table-toppers Gujarat Titans at the Narendra Modi Stadium in Ahmedabad last night. After being invited to bat first, Lucknow Super Giants scored 235 for 2 in stipulated 20 overs, with Mitchell Marsh's 117 off 64 balls and Nicholas Pooran's unbeaten 56 off 27 balls. In reply, hosts Gujarat Titans were restricted to 202 runs. For Lucknow, William ORourke picked up 3 wickets, while Avesh Khan and Ayush Badoni each bagged 2 wickets. Mitchell Marsh was adjudged Player of the Match for his maiden IPL hundred. With this, Lucknow gave a huge blow to Gujarat's top-2 hopes in the points table.

Today, Royal Challengers Bengaluru will face Sunrisers Hyderabad at the Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium in Lucknow. The match will begin at 07:30 PM. **CHIRAG/CRICBUZZ/0348**

**SHUKLA** **MP-II**

**23.05.2025**

**MANDAVIYA CYCLING CLUB**

Union Minister for Youth Affairs and Sports Dr Mansukh Mandaviya yesterday held a virtual meeting with more than 300 cycling clubs of Namo Fit India Cycling Club. In a social media post, the Union Minister said that during the meeting, efforts were discussed to popularise cycling as a fashion among the society so that Prime Minister Narendra Modi's vision of FIT India and Viksit Bharat can be fulfilled.

**CHIRAG/X.COM/0414HRS**

**GAURAV** **EP I**

**22.05.25**

**EVE. IMD WEATHER**

A Red alert has been issued for very heavy rainfall over Gujarat, Konkan, Goa, Karnataka and Kerala for the next three days. India Meteorological Department today said that a low-pressure area over Eastcentral Arabian Sea off south Konkan-Goa is likely to move northward and intensify further into a depression within the next 36 hours. Under the influence of this system, heavy to very heavy rainfall accompanied with

lightning and gusty winds likely over these regions for the next 6 to 7 days. Similar weather conditions are expected at isolated places over Madhya Maharashtra, Andaman and Nicobar Islands, Assam, Meghalaya, Chhattisgarh, Coastal Andhra Pradesh, Jharkhand, Kerala, Nagaland, Manipur, Mizoram and Tripura, South Interior Karnataka and West Bengal and Sikkim.

The weather department also said that isolated places over East Rajasthan, Himachal Pradesh, North Interior Karnataka, Odisha, Sub Himalayan West Bengal, Sikkim, Uttar Pradesh and Vidarbha will experience scattered rainfall accompanied by thunderstorm, lightning and gusty winds for the next 2 to 3 days. Meanwhile, heatwave to severe heat wave conditions are expected to prevail in isolated pockets of West Rajasthan, Jammu, Punjab, Haryana Chandigarh, north Madhya Pradesh till 24th of this month.

**<><>PALLAVI/2026 HRS**

**MEA BRIEFING**

India today reiterated its position that any India-Pakistan engagement has to be bilateral. Briefing media in New Delhi this afternoon, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said talks and terror can not go together. He added that New Delhi is open to discussing the handing over to India of noted terrorists whose list was provided to Pakistan some years ago. He underlined that any bilateral discussion on Jammu and Kashmir will only be on the vacation of illegally occupied Indian territory by Pakistan. On the Indus Waters Treaty, the spokesperson said it will remain in abeyance until Pakistan credibly and irrevocably abjures its support for cross-border terrorism.

**(S/B RANDHIR JAISWAL)**

**GAURAV EP I**
**22.5.25**

**AMIT SHAH - YAMUNA**

Union Home Minister Amit Shah held a high-level meeting in New Delhi today to adopt a holistic approach to cleaning the Yamuna River, ensuring the drinking water supply, and improving sewage systems in Delhi.

Addressing the meeting, the Home Minister stated that the Yamuna is not just a river but also a symbol of faith, and its cleanliness is a priority for the government. Mr. Shah stressed that plans for the Yamuna River, drinking water, and drainage in Delhi should be made with a 20-year vision. The Union Minister underscored the need to enhance Delhi’s water distribution efficiency, stating that effective water management is essential to ensure the drinking water supply across the city. He also emphasized the use of world-class technology for desilting drains. Housing and Urban Affairs Minister Manohar Lal, Jal Shakti Minister C.R. Patil, and Delhi Chief Minister Rekha Gupta were also present at the meeting.

**<><>Priya/2001 hrs**

**GAURAV** **EP I**
**22.05.25**
**MANDAVIYA-LEAGUE**

Union Sports Minister Mansukh Mandaviya today said that the Centre will establish 13 new professional sports leagues this year to develop a league culture across the country. These sports include yoga, cycling, basketball, archery, and boxing, among others. Briefing the media at the Sports Authority of India headquarters in New Delhi, the Union Sports Minister also announced a revised grant for National Sports Federations to strengthen India's sports ecosystem. The grant for national championships in high-priority sports has increased to 90 lakh rupees from 51 lakh rupees, while priority sports will receive 75 lakh rupees.

The Minister said that hosting international tournaments will now receive 2 crore rupees, double the previous amount. He added that the salaries of chief national coaches will rise to 7.5 lakh rupees from 5 lakh rupees, and other coaches will receive 3 lakh rupees, up from 2 lakh rupees.

**PRIYA/ADARSH/2054 HRS**